Regd. No. VJ/057/2006-2008 RNI No. 321106/76
LICENCED TO POST WITHOUT PRE-PAYMENT
PMG/VJ/PWPP/9/2006-2008 dtd/8-3-2006 at Vijayawada-10

"తండ్రి లేని వారి యెడల వాత్సల్యము చూపువాడవు నీవే". హోషేయ 14:3
"దిక్కులేని వారందరికి న్యాయము జరుగునట్లు న్యాయము జరుగునట్లు
నీ నోరు తెరువుము". సామెతలు 31:9

# లిటిల్ ఏంజల్స్ హోమ్ (అనాథ, పేద పిల్లల ఆశ్రమము)



శ్రేష్ఠమైన ఈ చిన్న పిల్లల పరిచర్యకోసం మీ వ్యక్తిగత, కుటుంబ, సంఘ ప్రార్థనలు కోరుతున్నాము. వీరి కోసం ప్రార్థించండి. ఒక బిడ్డను మీరు పోషించగలిగితే వారికయ్యే ఖర్చును ప్రతినెలా మీరు పంప వచ్చును. దయచేసి ప్రార్థించండి. దేవుడు మిమ్ములను ప్రేరేపిస్తే మీ సేవాకానుకలు పంపి సహకరించండి.

గమనిక :
చెక్కులు, డ్రాఫ్టులు పంపేవారు **SPANDANA** పేరు మీద పంపాలి. మీ విరాళము అందగానే మీకు ఉత్తరము వ్రాస్తాము. మీకు ఉత్తరం అందకపోతే మీరు పంపిన కానుక మాకు అందలేదని గుర్తించండి.



వివరాలకు :
డా॥ దేవ
లిటిల్ ఏంజల్స్ హోమ్
పోస్టుబాక్స్: 415, విజయవాడ - 520 002.
ఫోన్ : (0866) 2539 547, 2539 549

విడి ప్రతి వెల 10/-

# స్పందన

జూన్ 2007

## ఆధ్యాత్మిక మాసపత్రిక




యేసు వెనుకకు తిరిగి ఆమెను చూచి -కుమారీ, ధైర్యముగా ఉండుము, నీ విశ్వాసము నిన్ను బాగుపరచెనని చెప్పగా ఆ గడియనుండి ఆ స్త్రీ బాగుపడెను.

మత్తయి 9:22

*The largest circulated Telugu Spiritual monthly since 31 years*

జూన్ 2007 | సంపుటి 31 | సంచిక 6

వ్యవస్థాపక, ప్రధాన సంపాదకులు : ఆచార్య ఆరార్కే మూర్తి

ప్రచురణకర్త, సంపాదకులు : డా॥ దేవసహాయం దండల

గౌరవ సంపాదకులు : డా॥ జ్ఞాన భాస్కర్

సంపాదక వర్గం : బ్రదర్ జి. దేవరాజు, బ్రదర్ కె. పరమానందం, బ్రదర్ ఎన్. దేవానంద్, రెవ. కె.జాన్‌మోజెస్, శ్రీమతి ఎన్. లిల్లీ భాస్కర్, బ్రదర్ ఆర్. భూషణం

సహాయ సంపాదకులు : బ్రదర్ డి. ఎఫ్రాయిం, బ్రదర్ డేవిడ్ అబ్రహాం

## ఈ సంచికలో...

లేఖనముల విశిష్టత!

ఆత్మల సంపాదన!

ఫలవంతమైన సేవానియమములు!

ప్రాణనాధుడు!

ప్రభువా యెవనియెద్దకు వెళ్ళుదుము?

భయమునుండి విడుదల!

రాజైన బాలుడు!

*బైబిలు సిద్ధాంత సత్యాలు!*

*గనుక!*

## చందా వివరాలు

| | స్వదేశంలో | విదేశాలకు |
|---|---|---|
| 1 సంవత్సరం | రూ. 100 | $ 20 |
| జీవిత సభ్యత్వం | రూ. 1000 | $150 |
| పోషక సభ్యత్వం | రూ. 100 (ప్రతినెల) | $ 20 |

పత్రిక చందాకు మించి పరిచర్య అభివృద్ధి కోసం కానుకలు పంపుచున్న చందాదారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు, స్పందన పరిచర్య నిమిత్తం మీరు పంపే కానుకలు, చెక్కులు, డ్రాఫ్టులు, ఎం.ఓ.లు, స్పందన SPANDANA పేరు మీద ఈ క్రింది అడ్రస్‌కు పంపాలి.

**స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక**

పోస్టు బాక్స్: 415, గార్లపాటివారి వీధి, దుర్గాగ్రహారం, విజయవాడ - 520 002

ఫోన్స్ : 0866 - 253 9547, 253 9549

E-mail: read_spandana@yahoo.com

Founder & Chief Editor : **Acharya R.R.K.Murthy**

Printed, Published and owned by **DEVASAHAYAM DANDALA**
Printed at **Bhavana Offset Printers** Published from
# 30-3-13, Durga Agraharam, Vijayawada - 2.

స్పందన

స్పందన

# స్పందన - ప్రతి స్పందన

## వివాహము-విడాకులు

మీరు పంపిస్తున్న స్పందన మాసపత్రిక క్రమంగా అందుతుంది. ఏప్రిల్ నెలలో మీరు ప్రచురించిన అంశాలు యేసుప్రభువు సిలువకార్యాన్ని చక్కగా వివరించాయి. మా జీవితాలకు సిలువకార్యాన్ని అన్వయించుకోడానికి సహాయపడ్డాయి. మారిన జీవితాలు శీర్షికలో ఏసుదాసు, విశాల గార్ల జీవితంలో మేలుచేసిన ఆ దేవాధి దేవునికే వేలాది స్తోత్రాలు నా భార్య సుఖప్రసవం కొరకు ప్రార్థించ గలరు.

**– జీవన్ కుమార్, ఉత్తరాంచల్.**

## దేవుడు మాట్లాడుతున్నాడు

నేను నా కుటుంబము ఏప్రిల్ నెల స్పందన చదివి ఎన్నో ఆధ్యాత్మిక విషయాలు నేర్చుకున్నాము. దేవుడు స్పష్టంగా ముఖాముఖిగా మాట్లాడినట్లుగా వ్రాస్తున్నారు. పత్రిక చాలా బాగుంది. దయతో మాకు ప్రతినెలా స్పందన పంపగలరు.

**–పి.యస్. రాజశేఖర్, చింతలవల్లి**

## ఆధ్యాత్మిక సహకారి

స్పందన ఎడిటర్ గారికి ప్రభువు నామంలో వందనములు. స్పందన పత్రిక మా ఆత్మీయ ఉన్నతిని కాంక్షించే పత్రిక. ప్రతినెల మొదటివారంలోనే పత్రికను అందుకుంటున్నాము. ఇందుకు కృషిచేస్తున్న సిబ్బందికి నా ధన్యవాదాలు.

**–బి.జె. శేఖర్, హిందూపూర్**

## బైబిలు సత్యాలు బాగున్నాయి

స్పందన మాసపత్రిక మాకు ప్రతినెల అందుచున్నది. మా కుటుంబమునకు ఆధ్యాత్మికంగా సహాయపడుచున్నది. బైబిలు సత్యాలు ఎంతో వివరంగా వున్నాయి. ఇంకా ఎన్నో మర్మములతో కూడిన విషయాలు ప్రచురిస్తున్నారు. ఎన్నో తెలియని విషయాలు నేర్చుకుంటున్నాము. ప్రతి పేజీలో దేవుడు మాట్లాడినట్లు వుంటుంది. మీకు మా వందనములు.

**–ఆర్. సుదర్శనం,నల్గొండ**

## పరిచర్యలో సహాయకారి

స్పందన మా ఆధ్యాత్మిక జీవితానికి ఎంతో మేలుచేస్తున్నది. బోధకులకోసం మీరు పత్రిక ప్రచురిస్తున్న క్లుప్త ప్రసంగాలు మా పరిచర్యకు ఎంతో తోడ్పడుతున్నవి. స్పందన పత్రిక ద్వారా అనేకమంది మేలులు పొందాలని ప్రార్థిస్తున్నాము.

**– సిహెచ్.వెంకటేశ్వరావు, న్యూపాల్వంచ**

## ఆనందం, సంతోషం

స్పందన ఎడిటర్ గారికి ప్రభువు నామంలో వందనములు. స్పందన పత్రిక మాకు చాల సంతోషాన్ని ఆనందాన్ని కలిగిస్తున్నది. ఏప్రిల్ నెల పత్రిక చదవడం ద్వారా సిలువ ద్వారా కలిగిన రక్షణను సంపూర్ణంగా గ్రహించ గలిగాము.

**–బ్రదర్ జీవానందం, హైదరాబాద్**



## సంపాదకీయం :

# ప్రేమసూత్రం!

నీ కొడుకు అపాయంలో చిక్కుకున్నాడనుకో, అతడు గావు కేకలు పెడుతున్నాడు. "నాన్నా, వచ్చి నన్ను కాపాడు" అని అరుస్తున్నాడు. అప్పుడు తండ్రివైన నీవేమి చేస్తావు? నీ కొడుకు విశ్వాసమేపాటిదో పరీక్షిస్తూ కూచుంటావా? నీ కొడుకు బాధలో వున్నాడు గనుక, నీ ప్రేమ హృదయం నిన్ను అతడిదగ్గరికి పరిగెత్తిస్తుంది. కష్ట పరిస్థితుల్లో నీ కుమారుడు తన విశ్వాస ప్రమాణాన్ని వల్లిస్తేనేగాని నీవు సాయం చెయ్యనని భీష్మించుక కూచున్నావా? లేదే? కొడుకును కాపాడటానికి వెంటనే పరిగెత్తుతావు. నీ విశ్వాసం బలహీనమని చెప్పి దేవుడు నీకు సహాయం చెయ్యటం మానేస్తాడా?

మన విశ్వాసం దేవుని ప్రేమ మీదే ఆధారపడి వుంటుంది. పరలోకపు తండ్రి నిన్ను ప్రేమిస్తున్నాడు. మన తండ్రి ప్రేమలో ఆయన శాశ్వత ప్రేమలో మనం అతిశయిస్తాము. యిర్మియా 9:24 "అతిశయించేవాడు దేనిని బట్టి అతిశయించాలంటే, భూమి మీద కృప చూపుచూ, నీతిన్యాయాలు జరిగిస్తూవున్న యెహోవాను నేనే అనుగ్రహించి, నన్ను పరిశీలనగా తెలిసికోవడాన్ని బట్టే అతిశయించాలి. అలాంటి వాటితో నేను ఆనందిస్తాను" అంటున్నాడు దేవుడు. దేవుడు తన బిడ్డల్ను ఎంతో ప్రేమిస్తున్నాడు. వీరు పిలవకముందే ఆయన పలుకుతాడు. చంటిబిడ్డ ఏడుపుకు తల్లి వెంటనే బదులు పలుకుతుంది. దేవుడు అంతకంటే త్వరగా బదులిస్తాడు. తన ప్రేమను క్రియా రూపంలో చూపుతాడు. నా విశ్వాసం బలహీనమైనప్పుడు వచ్చి నన్ను కాపాడతాడు. ఆదరిస్తాడు, బలపరుస్తాడు, దైవాశీస్సులు.

క్రీస్తునందు

**మీ ఆరార్కె**



దేవుడు మానవులకు సంపూర్ణ రక్షణ అనుగ్రహించాడు. యేసు మరణ పునరుత్థానాల ద్వారా ఈ రక్షణ లభించింది. ఈ రక్షణ మార్గాన్ని గురించి దేవుడు పరిశుద్ధ లేఖనాలలో స్పష్టంగా వివరించాడు. దేవుడు మనకు రక్షణ, ప్రత్యక్షత అనుగ్రహించాడు. ఈ బైబిలు సత్యాలను గురించి మనం నిశ్చయత కలిగి ఆనందించగలం. ఆ శుభ ప్రదమైన నిరీక్షణ లేని ప్రజలు చీకటిలో తడుము కుంటున్నారు. క్రీస్తు కృప ద్వారానే రక్షణ. దేవుని వాక్యం నిర్ధుష్టమైంది. ఇందులో సమగ్రమైన సంపూర్ణమైన సత్య సందర్శన మున్నది. ఈ లేఖనాలు దేవుడు మనకోసం భద్రపరచి వుంచాడు. దేవుని వాక్యాన్ని నమ్మినవారు ధన్యులు.

## లేఖనం దైవ ప్రేరితం

బైబిలులోని వచనాలను ఒక దానితో ఒకటిపోల్చి చూచుకొంటే పూర్తి అర్థం బోధపడుతుంది. బైబిలును దేవుడు ప్రేరేపించి, భద్రపరచి దాన్ని తరతాలకు అందిస్తున్నాడు. బైబిలు దైవ ప్రత్యక్షం. అంచేత బైబిలులో ఏ విధమైన తప్పులు, పరస్పర వ్యాఘాత సూత్రాలు వుండవు. బైబిలులోని మాటలు దైవప్రేరితమైనవి. ఈ మాటలను పరిశుద్ధాత్మ, రచయితల ద్వారా పలికించాడు.

దేవుడు వాక్యం అన్ని మానవ భాషల లోనికి అనువదించబడాలని దేవుని సంకల్పం. ప్రతి మానవుడు సువార్త అర్థవంతంగా చదవాలి. వినగలగాలి. అందరూ విశ్వాసానికి విధేయులు కావాలి. లేఖనాన్ని దేవుడు వాక్యం అంటారు. బైబిలు అని వ్యవహరిస్తారు. బైబిలు పఠనం మనలను సమస్త సత్యార్యాచరణకు సిద్ధం చేస్తుంది.

## రక్షణ జ్ఞానం

2తిమోతి 3:15-19 వరకూ చదవండి. "పరిశుద్ధ లేఖనాలు రక్షణ జ్ఞానాన్ని కలిగించే శక్తిగల రచనలు. క్రీస్తుయేసు నందలి విశ్వాసం వల్ల లేఖనాలు రక్షణార్థమైన జ్ఞానాన్ని మనలో కలిగించగలవు. తిమోతి బాల్యం నుంచే పరిశుద్ధ లేఖనాలను ఎరిగిన వాడదు. నేర్చుకున్నాడు. రూఢిగా తెలుసు కున్నాడు. తన కెవరు లేఖనాలు నేర్పారో, ఆ విషయం తిమోతి ఎన్నడూ మరచి పోలేదు. వాటితో తిమోతి నిలకడగా వుండాలి

తిమోతి నేర్చుకొన్న లేఖనాలు హెబ్రూ భాషలో వున్నాయి. వాటికి రాతప్రతులు తయారుచేసుకొని చదువుకునేవారు. ఉపదేశం, దండన, దిద్దుబాటు నీతిశిక్ష మొదలైన ప్రయోజనాలు దేవుని వాక్యం లేఖనాలవల్ల మనకు కల్గుతాయి. దైవజనులు ప్రతి సత్కార్యానికి సన్నద్ధులు కావాలంటే లేఖనాలు ముందు వారికి వంటబట్టాలి.

హెబ్రూ ఆనాటి ప్రజలు మాట్లాడే భాష. పాతనిబంధన హెబ్రూ భాషలోనే వుంది. క్రొత్త నిబంధన గ్రీకు భాషలో రాశారు. వాటికాలంలో విభిన్న జాతులకు గ్రీకు భాష వచ్చు. దేవుని ప్రేరణ చేత బైబిలు లేఖనాలు రాయబడినాయి. తరతరాలుగా లేఖనాల పవిత్రతను దేవుడు కాపాడుతూ వున్నాడు. లేఖనాలు నమ్మదగినవి. ఏ విధమైన సిద్ధాంతిక వివాదం పొడసూపినా లేఖనాలను సంప్రతించాల్సిందే! అయితే దైవసేవకులందరికీ హెబ్రూ, గ్రీకు భాషలు వచ్చి వుండకపోవచ్చు. అంచేత అనువాదాలు నిర్దుష్టమై వుండేలా జాగ్రత్త వహించాలి. తరతరానికీ ఓ కొత్త అనువాదం వచ్చినా, తప్పేమీ కాదు. మాట్లాడే భాషలు మారుతుంటాయి. ఈ మార్పుకు అను గుణంగా సజీవ వాక్యాన్ని అనువదించటం అవసరమే!

## అర్థవంతమైన జీవితాలు

బైబిలు పఠనం వల్ల మన జీవితాలు అర్థవంతమౌతాయి. ఆనందం, ఉత్సాహం, వుల్లాసం మనకు కలుగుతాయి. మహిమ, విజయం మనలో వురకలు వేస్తాయి. మన ప్రభువు గుణాతిశయాలు బైబిలు కండ్లకు కట్టినట్లే చూపుతుంది. యేసురాజు, శ్రమ బాధితులను ఓదార్చాడు. మానవులకు కనికరాన్ని బోధించాడు. మానవ పాపాల నిమిత్తం చనిపోయాడు. మృత్యుంజయుడై లేచాడు. నిత్య భద్రత, శాశ్వత సంతోషం మనకిచ్చాడు. ఆయన గ్రంధమే పరిశుద్ధ బైబిలు.

## దేవుని ప్రత్యక్షత

బైబిలు గ్రంధాన్ని ఆరాధించకూడదు. అందులో ప్రత్యక్షమైన యేసును ఆరాధించాలి. బైబిలు సత్యాలను వ్యక్తిగత జీవితాలకు అన్వయించుకోవాలి. యేసును ప్రేమించే వారు బైబిలును ప్రేమిస్తారు. జార్జిముల్లరు అనే భక్తుడు బైబిలును ఎంతో ప్రేమించిన వ్యక్తి. సంవత్సరానికి నాలుగు


స్పందన

సార్లు బైబిలంతా చదివి ముగించేవాడు. బైబిలు పాఠకులు మహదానందమయులు. దేవుని వాక్యం యుగయుగాల – శిల!

సొంత ఉద్దేశ్యాలు బైబిలులోకి తీసుక రాకూడదు. బైబిలు గ్రంధకర్త యేసుక్రీస్తు! ఆయన చిత్తరువు బైబిలులోనే మనకు కనపడుతుంది. బైబిలు మన ఆత్మలకు జీవాహారం!

స్పందన పాఠకులారా! బైబిలులోని 66 పుస్తకాల పేర్లు మీకు కంఠతా వచ్చా! లేక పోతే వెంటనే నేర్చుకోండి. ప్రతి గ్రంధం సారాంశం కంఠోపాఠం చేయండి. మీకు నచ్చిన శ్రేష్టమైన బైబిలు వచనాలను తరచు పునరుచ్చరణ చేస్తూవుండండి. ప్రతిరాత్రి నిద్రపోక మునుపు, దేవుని నిత్య బాహువుల లోకి వాలిపోతూ బైబిలువచనాలు వల్లించండి. మననం చేసుకోండి. యేసు క్రీస్తే బైబిలు. హృదయంలో గోచరిస్తాడు. క్రీస్తు బైబిలు లోని పరాకాష్ట బిందువు. బైబిలంతా యేసుక్రీస్తు ప్రేమగాథ!

పాతనిబంధన యేసు రాకడకు లోకాన్ని సిద్ధం చేస్తుంది. నాలుగు సువార్తలు యేసుక్రీస్తు యిహలోక జీవితాన్ని చిత్రిస్తాయి. పత్రికలు యేసు ప్రభోధాలను వివరిస్తే, ప్రకటన గ్రంథం ఆయన విజయాన్ని ఎలుగెత్తి చాటుతుంది. సంవత్సరానికొక సారైనా పాత నిబంధన క్షుణ్ణంగా చదవాలి. కొత్త నిబంధన రెండుసార్లైనా పూర్తిగా చదివివుండాలి. రోజుకు ఒక అరగంటైనా ఏకాగ్రతతో బైబిలు చదివితేచాలు. గొప్ప ఫలితాలను చూడవచ్చు! దైవాశీస్సులు!!

## యేసు మాధుర్యనామము

### (సృష్టి)

గీ॥ ఆకసంబును భూమిని ఆదియందు
సృష్టిచేసిన వాక్ఛక్తి సృష్టికర్త !
దివ్యతేజోమయా ! త్రియేక దేవదేవ
ధురిత పరిహార !
యేసు మాధుర్యనామ !!

గీ॥ వెలుగు నంధకారంబును వేరుచేసి
సూర్య చంద్రుల నక్షత్ర జ్యోతులన్ని
సృష్టి చేసితివి గగనసీమయందు
తిమిరసంహార; క్రీస్తు జ్యోతిర్మయిండ
ధురిత పరిహార !
యేసు మాధుర్యనామ!!

గీ॥ జాతులప్రకారమే వృక్షజాతులెల్ల
పచ్చగడ్డిని మొలిపించె ప్రభువునాడు
పావనాకార క్రీస్తు జీవప్రధాత !
దురిత పరిహార !
యేసు మాధర్యనామ !!

**దయచేసి ప్రార్థించండి!**

**స్పందన పరిచర్యలలో చాలా మంది ప్రియులు సహకరిస్తున్నారు. ఆర్థికంగా, నైతికంగా, ఆధ్యాత్మికంగా మీరిచ్చే ప్రతి విధమయిన సహకారం కోసం మా నిండు వందనాలు. ఈ పరిచర్యల కోసం అనుదినం మీ నిత్య ప్రార్ధనల్లో జ్ఞాపకం చేసుకోవాలని మనవి.**

**బోధకుల కోసం!**

# ఫలవంతమైన సేవకు నియమములు

## (కాపరి, సువార్తికుడు లేక పెద్దకు ఉండవలసిన లక్షణములు)

### (థెస్సలోనిక పత్రిక 2వ అధ్యాయము నుండి)

### దైవసేవకుని పిలుపు–యోగ్యత!

1. సువార్తను అప్పగించుటకు *(బోధించుటకు)* దేవునిచేత యోగ్యులమని ఎంచబడవలెను. (4 వచనం)
2. మనుష్యులను సంతోషపెట్టువారము కాక, మన హృదయములను పరీక్షించి దేవునినే సంతోషపెట్టువారమై యుండవలెను. మనుష్యులను సంతోషపెట్టువారము కాక మన హృదయములను పరీక్షించు దేవునినే సంతోషపెట్టువారమై బోధించుచున్నాము (4వ)

### దైవసేవకుని బోధ!

3. ఇచ్చకపు మాటలనైనను ధనాపేక్షను కప్పిపెట్టు వేషమునైనను, మాటలనైనను వినియోగించకూడదు. (మనబోధ కపటమైనదిగా గాని, అపవిత్రమైనదిగా గాని మోసయుక్తమైనదిగా గాని ఉండకూడదు. దేవుడు అప్పగించిన లేక అనుగ్రహించిన వర్తమానము బోధించాలి). ఏలయనగా మా బోధ కపటమైనది కాదు. అపవిత్రమైనది కాదు. మోసయుక్తమైనది కాదు (వ3)
   మీరెరిగియున్నట్టు మేము ఇచ్చకపు మాటలనైనను, ధనాపేక్షను కప్పిపెట్టు వేషమునైనను, ఎన్నడునూ వినయోగింపలేదు. ఇందుకు దేవుడే సాక్షి. (వ5)
   మీ విశ్వాసము మనుష్యుల జ్ఞానమును ఆధారము చేసుకొనక, దేవుని శక్తిని ఆధారము చేసికొని యుండవలెనని, నేను మాటలాడినను సువార్త ప్రకటించినను, జ్ఞానయుక్తమైన తియ్యని మాటలను వినియోగింపక, పరిశుద్ధాత్మయు దేవునిశక్తియు కనపరచు దృష్టాంతములననే వినియోగించితిని. (1 కొరింథి 2:4,5

### దైవసేవకుని ఉద్దేశ్యము

4. మనుష్యుల వలన కలుగు ఘనతను కోరుకొనకూడదు.
   మరియు మేము క్రీస్తు యొక్క అపోస్తలులమై యున్నందున అధికారము చేయుటకు సమర్ధులమైయున్నను మీ వలననే గాని యితరులవలననే గాని, మనుష్యులవలన కలుగు ఘనతను మేము కోరలేదు. (వ6)
5. సాధువులుగా, విధేయులుగా, ప్రేమగా ఉండవలెను.
   బలహీనతతోను భయముతోను ఎంతో వణకుతోను మీ యొద్ద నుంటిని. 1కొరి 2:3.

యూదుల కుట్రల వలన నాకు శోధనలు సంభవించినను, కన్నీళ్లు విడుచుచు పూర్ణమైన వినయ భావముతో నేనేలాగున నడచుకొంటినో మిరెరుగుదురు. స్తన్యమిచ్చు తల్లి తన సొంత బిడ్డలను గారవించునట్లుగా, మేము మీ మధ్యను సాధువులమై యుంటిమి. (వ7) (కన్నతల్లి తన బిడ్డలను ప్రేమించునట్లుగా ప్రభువు పిల్లలను ప్రేమింపవలెను)

## దైవసేవకుని సమర్పణ

6. *సమర్పణ మరియు త్యాగము గలవారమై యుండవలెను.*
అయితే దేవుని కృపాసువార్తనుగూర్చి సాక్షమిచ్చుట యందు నా పరుగును. నేను ప్రభువైన యేసు వలన పొందిన పరిచర్యను, తుదముట్టింపవలెనని నా ప్రాణమును నాకెంతమాత్రమును ప్రియమైనదిగా ఎంచుకొనుటలేదు. (అపో. 20:24) కాబట్టి నాకు కలిగినది యావత్తు మీ ఆత్మలకొరకు బహుసంతోషముగా వ్యయపరచెదను. నన్నును నేను వ్యయపరచుకొందును. నేను మిమ్మును ఎంత ఎక్కువగా ప్రేమించుచున్నానో అంతతక్కువగా మీరు నన్ను ప్రేమింతురా? (2 కొరింధి 12:15) కాబట్టి సహోదరులారా పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యతను బట్టి మిమ్మును బతిమలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది

## దైవసేవకుని క్రమము

7. *ఇతరులకు భారముగా గాని, అభ్యంతరముగా గాని ఉండకూడదు.*
అవును సహోదరులారా మా ప్రయాసమును కష్టమును మీకు జ్ఞాపకమున్నది గదా. మేము మీలో ఎవనికైనను భారముగా ఉండకూడదని రాత్రింబగళ్ళు కష్టము చేసి జీవనము చేయుచు మీకు దేవుని సువార్త ప్రకటించితిమి. (వ 9)

## దైవసేవకుని ప్రవర్తన

8. *అనింధ్యమైన మాదిరికరమైన ప్రవర్తన మరియు జీవితము కలిగి యుండాలి.*
మేము విశ్వాసులైన మీ యెదుట ఎంత భక్తిగాను, నీతిగాను, అనింద్యముగాను ప్రవర్తించితిమో దానికి మీరు సాక్షులు దేవుడును సాక్షి. (1 థెస్స 2:10).

## దైవసేవకుని బాధ్యత

9. *దేవుడు అప్పగించిన పరిచర్యలో ప్రతి వ్యక్తిని గూర్చి భాధ్యత గలవారమై యుండవలెను.*
తన రాజ్యమునకును, మహిమకును మిమ్మును పిలిచిన దేవునికి తగినట్టుగా మీరు నడుచుకొనవలెనని మేము మీలో ప్రతివానిని హెచ్చరించుచున్నాము (12 వ) మరియు ప్రయోజనకరమైనది ఏదియు దాచుకొనక బహిరంగముగాను, ఇంటింటను మీకు తెలియజేయుచు బోధించుచు, దేవుని యెదుట మారుమనస్సు పొంది మన ప్రభువైన యేసుక్రీస్తు నందు విశ్వాసముంచవలెనని యూదులకును గ్రీసు దేశస్థులకును ఏలాగు సాక్షమిచ్చుచుంటినో యిదంతయు మీకు తెలియును. కావున మేము మూడు సంవత్సరములు రాత్రింబవళ్లు కన్నీళ్ళు విడుచుచు ప్రతి మనుష్యునికి మానక బుద్ధి చెప్పితినని మీరు జ్ఞాపకము చేసికొని మెలకువగా ఉండుడి. అపో. 20:20, 21,31).

## దైవసేవకుని మాదిరి

10. *తండ్రి తన బిడ్డల యెడల నడుచుకొనినట్లు నడుచుకొనవలెను.* తండ్రి తన బిడ్డల యెడల నడుచుకొనురీతిగా మీలో ప్రతివానియెడల మేము నడుచుకొంటిమని మీకు తెలియును (మంచి తండ్రిని పోలినవాడై మంచి మాదిరిని విశ్వాసులకు చూపించ వలయును) నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచు కొనుడి. (1 కొరి 11:1). సహోదరులారా, మీరు నన్ను పోలి నడుచుకొనుడి. మేము మీకు మాదిరియైయున్న ప్రకారము నడుచుకొను వారిని గురిపెట్టి చూడుడి (ఫిలిప్పి 3:17). మాదిరికరమైన సేవకులముగా దేవునికి ప్రీతికరమైన సేవచేయుటకు మనకు ప్రభువు సహాయంచేయును గాక.

ప్రభువు పాదముల చెంత
**బ్రదర్ జి.దేవరాజు**

**హిందుస్థాన్ బైబిల్ కాలేజ్ యాడ్**



*"నా వెంబడి రండి, నేను మిమ్మును మనుష్యులను పట్టు జాలరులనుగా చేతును"*
*మత్తయి 4:19.*

యేసు ప్రజల్ని రక్షించడానికి వచ్చాడు. అది ఆయన లక్ష్యం. కార్యం. తనను అనుసరించడానికి యేసు ఎన్నుకున్న మొదటి వర్గం వారు ఈ పై వచనం యొక్క సవాలును అందుకున్నారు. మత్తయి 4:19 అలాగే ఆయన ఆరోహణమయ్యే వరకు ఆయనను వెంబడించిన చివరి వర్గం వారు ఈ ఆదేశాన్ని పొందారు." కాబట్టి మీరు వెళ్ళి సమస్తజనులను శిష్యులను చేయుడి." మత్తఈయి 19:20.

క్రైస్తవుడు అదే మాటకు క్రీస్తులాంటి వాడని అర్థం. ప్రజల్ని రక్షించడానికి, నశించిన వారిని వెదకడానికి క్రీస్తువచ్చాడు. కాబట్టి మనమూ క్రీస్తులాగా వుండాలంటే, మనం కూడా ఆత్మల్ని రక్షించే వారిగా వుండాలి.

## ప్రజలు ఎక్కడో యేసు అక్కడ

యేసు తన సందేశాన్ని ప్రజల దగ్గరికి తీసుకెళ్ళాడు. బజారుల్లోకి, సంతల్లోకి, వీధిమూలలకు, పర్వత ప్రాంతాలకూ, సముద్ర తీరాలకు, ఇళ్ళకూ, ప్రజలు ఎక్కకడున్నారో ఆయన అక్కడికి వెళ్ళాడు. ప్రజలు ఎక్కడుంటే అక్కడ ఆయన వారితో కలిసిపోవడాన్ని మతాధికారులు విమర్శించారు. "ఇతడు పాపులను చేర్చుకొని వారితో కూడా భోజనం చేయుచున్నాడు" (లూకా 15:2).

"నాయిల్లు నిండునట్లు నీవు వెళ్ళి లోపలికి వచ్చుటకు అక్కడి వారిని బల వంతము చేయము" అని ఆయన మనల్ని ప్రోత్సహిస్తున్నాడు. లూకా 14:23. ఆయన ఆరోహణం తరువాత యేసు అనుచరులు అచ్చం ఆయనలా మాట్లాడుతూ, సాక్ష్యమిస్తూ, బ్రతిమిలాడుతూ, బోధిస్తూ, ఆత్మల్ని రక్షిస్తూ, సువార్త నమ్మమని ప్రజల్ని బల వంతం చేస్తూ తీరిక లేకుండా వున్నారు. "ప్రతి దినము దేవాలయములోను, ఇంటింటను మానక బోధించుచు యేసే క్రీస్తని ప్రకటిస్తున్నారు." అపో. 5:42.

## సమాధాన పరిచర్య

మనుషులతోను దేవునితో సమాధాన పరిచే పరిచర్యనూ, వాక్యాన్ని రెంటినీ దేవుడు మనకిచ్చాడు. దేవుడు తాను చేయ గలిగినదంతా చేశాడు. "ఆయన తన ఒక్కగానొక్క కుమారుణ్ణి ఇచ్చాడు... ఎవరైతే ఆయనతో నిబద్ధతతో కూడిన నిబంధన చేసుకుంటారో, వారు నశించరు. గానీ, శాశ్వత జీవాన్ని పొందుతారు. యోహాను 3:16. "ఆయన సిలువరక్తము చేత సంధిచేసి, ఆయన ద్వారా సమస్తమును.. తనతో సమాధానపరచుకొన వలెనని".... కొలస్సీ 1:20.

ఈ శుభవార్తను అన్నిచోట్లా ప్రజలకు చెప్పమని మనల్ని ఆదేశిస్తున్నాడు. రోమా 10:13-14. ప్రజలకు చెప్పడం అంటే మన పరలోకపు తండ్రి ఆయన కుమారుడూ మనల్ని రక్షించడానికి ఏదైతే చేశారో ఆ శుభవార్తను వారికి తెలియజేయడం అది మన వంతు బాధ్యత!

## కోత విస్తారం

"కోత విస్తారము గాని పనివారు కొద్దిగా వున్నారు. మత్తయి 9:37 విస్తారమైన కోత మూలంగా ఆయన డెబ్బయిమందిని ఎన్నుకున్నాడు. లూకా 10:13 పరిపక్వమైన ఈ కోత విషయంలో యేసు తన మట్టుకు తాను పనిచేశాడు. ఆయన కేవలం కూర్చుని, దాని గురించి ఆలోచిస్తూ, ప్రార్థన చేస్తూ కూర్చోలేదు. ఈ కోత పొలాల్లోకి పనివారిని పంపడానికి సంసిద్ధుడయ్యాడు.

సువార్త ఇంత వరకూ వినని వారిపట్ల మనం కూడా జాలి కనికరాలతో కదలింపబడతాము. అయితే "క్రీస్తులాగా' మన మున్నప్పుడు మాత్రమే! అలావుంటే సువార్తను వారితో పంచుకోవడానికి మనం ఏదో ఒకటి చేయడంలో నిమగ్నమవుతాం! అవిశ్వాసులను మార్చడం కోసం, మనం మన సాక్ష్యాన్ని మన మందిరాలనుంచి, బైటికి, బజారుల్లోకి, వీధుల్లోకి, హాస్పటల్ లోకి, అందరి ఇళ్లకు, ప్రజల్లోకి తీసుకుపోవాలి. ఇదే సువార్తీకరణ!

మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి. మార్కు 16:15 ప్రతి విశ్వాసీ ఆదేశించబడ్డాడు, పిలువబడ్డాడు, "తన స్వకీయ సంకల్పమును బట్టియు.... తన కృపను బట్టియు, మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో ఆయన మనలను పిలిచెను. తిమోతి 1:9.

ప్రతి విశ్వాసికి ఒక బాధ్యత వుంది. వెళ్ళడానికి, సాక్ష్యమివ్వడానికి, సేవచేయ డానికి, "పరిశుద్ధ పిలుపు" అనేది ప్రతి విశ్వాసికి పరిచర్యచేసేందుకు దేవుడిచ్చిన

అధికారం ప్రతి విశ్వాసికి మూడు యాజకపరిచర్యలున్నాయి. మొదటిది ప్రభువుకు పరిచర్యచేయడం. ఇది ప్రార్థన, స్తుతి, ఆరాధన ద్వారా, రెండవది. ఒకరికొకరు పరిచర్యచేయడం ప్రేమ పూర్వక సంబంధం కలిగి, ఆర్థిక, ఆత్మ సంబంధమైన సహకారం ద్వారా, మూడవది లోకానికి అవిశ్వాసులకు పరిచర్య చేయడం, శారీరకంగా, మానసికంగా రోగులైనవారిని స్వస్థపర చడం, దెయ్యాలు వెళ్ళగొట్టడం వారికి సువార్త చెప్పడం సాధ్యమౌతుంది. ఈ మూడు పరిచర్యలను ఎలా నెరవేర్చాలో విశ్వాసులు నేర్చుకున్నప్పుడు ఎంతోమంది దేవుడు తమకిచ్చిన ఆధికత్యతలను, బాధ్యతలు గుర్తించి" చిత్తగించుము నేనున్నాను. నన్ను పంపుము." (యెషయా 6:8) అని అంటారు.

మనం చెప్పగలిగినంత మందికి అధిక సంఖ్యలో ఏదో ఒక విధంగా, మన శాయశక్తులా సువార్త చెప్పాలి. ఈ ఒక్క ఉద్దేశ్యమే మన ఊపిరిగా, జీవనంగా వుండాలి. నీ ఆత్మలో నీవు సేన్నితంగా, మెళుకువగా ఉన్నట్లయితే ఈ రకమైన నడిపింపును నీవు పొందుతావు.

### దేవుడు లెక్క అడుగుతాడు

దేవుడు మనకిచ్చిన పని మనం నెరవేరిస్తే యేసు తన సంఘంకోసం తిరిగి వస్తాడు. అందుచేతనే మనం ఆత్మల్ని సంపాదించేవారుగా వుండాలి. దేవుడు తన సేవకులను ఏ ప్రజల దగ్గరకు పంపుతాడో ఆ ప్రజలకు వారు ఆయన యిచ్చిన సందేశాన్ని ప్రకటించాలి. లేని పక్షంలో అలా చేయలేకపోయినా తమ వైఫల్యానికి వారు లెక్క చెప్పాల్సివుంటుంది. దేవునికి స్తోత్రం!!!

### గనుక ఆల్ కరెక్టుగా వ్రాసినవారి పేర్లు

శ్రీమతి. హెచ్. సరళమ్మ–గిద్దలూరు, ఎస్. జోనాతాన్ మాథ్యూస్–ఒంగోలు, శ్రీమతికె. కనకమ్మ–హన్మకొండ, బి. కెంపు రత్నకుమారి –హన్మకొండ, శ్రీమతి. బి. ఆనిమేరి–హైదరాబాద్, వి. జడ్సన్–కేసముద్రం, శ్రీమతి టి. దీనమ్మ క్రిష్టాఫర్ – వరంగల్, బి. మాధవి అశోక్–పర్కాల, జి. పాల్– కలశపాడు, శ్రీమతి యం. ఝాన్సీ శాంతకుమార్– వరంగల్, జి. రిబ్కమ్మ–కలసపాడు, బి. రెజీనా–నెల్లూరు,

ఒక్క తప్పుతో వ్రాసినవారు: వై. ఎస్తేరమ్మ, కె మణిక్యమ్మ, కె. శశీల్యా–కంచికచర్ల, శ్రీమతి. హెచ్. ఫ్లారెన్సమ్మ– చినదోర్నాల, యం. స్వర్ణలత ఎంజల్–కర్నూలు, శ్రీమతి. కె. ప్రశాంతి – గుంటుపల్లి.

మారిన జీవితాలు :

## ప్రాణనాథుడు

దబ్బా సురేష్ రవికుమార్

నా పేరు దబ్బా. సురేష్ రవికుమార్. మా స్వస్థలము తూర్పు గోదావరి జిల్లా, జెద్దంగి. రత్నం రాజు, గ్రేస్ పాపమ్మ నా తల్లిదండ్రులు. తల్లిదండ్రులకు నేనొక్కడినే సంతానం అవడం వలన చాలా గారాబంగా పెరిగాను. క్రైస్తవ కుటుంబంలోనే పుట్టి, పెరగడం వలన దైవభయం కలిగే జీవించాను.

2007. మార్చి 8 వ తేదీన రాత్రి 10 గం॥లకు మోటారు సైకిల్‌పై వస్తు ఘోరమైన ప్రమాధానికి గురైయ్యాను. నేను జెద్దంగి గ్రామంలో హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తున్నాను. ఏలేశ్వరం నుండి టీచర్స్ జీతాలు తీసుకొని వస్తుండగా మరొక రెండు కిలోమీటర్లలో యింటికి చేరిపోతాననే సమయంలో రాత్రి 10 గం॥లకు చీకటిలో వాహనం అదుపు తప్పి రోడ్డు ప్రక్కన వున్న ఓ చెట్టుకు బలంగా ఢీకొని పడిపోయాను. ఒళ్ళంతా రక్తం. తలకు బలమైన గాయం తగలింది.

ఆ సమయంలో మా ప్రక్క వూరు మిత్రుడు బారంగి సామ్యేల్ ఆటోనడుపుతూ నన్ను చూడలేదు గాని పడివున్న మోటార్ సైకిల్ చూచి ముందు కొంత దూరం వెళ్ళి పోయాడు. తర్వాత దేవుడు ఏమని ప్రేరేపించాడో నాకైతే తెలియదు గాని, మన వూరు మోటర్ సైకిల్‌లా వుందని ఆలోచించి వెనకకు తన ఆటోను త్రిప్పి నా దగ్గరకు వచ్చాడు.

తలకు బలమైన గాయం, రక్తపు మడుగు ఈ విషయాలన్నీ చెబితే వృద్ధాప్యంలో వున్న తల్లిదండ్రులు ఎక్కడ భయపడి ఆందోళన చెందుతారని తెలిసి ప్రక్కవూరు హాస్పటల్‌కు నన్ను తను స్వయంగా ఆ రాత్రి సమయంలో తీసికెళ్ళి చేయించి మా అమ్మా, నాన్నకు కబురు పెట్టాడు. ఆ తర్వాత పరిస్థితి సీరియస్‌గా వుండటం వల్ల కాకినాడ ఆసుపత్రిలో జాయిన్ చేశారు. స్కానింగ్ తీయగా తలలో రక్తం గడ్డకట్టడం కారణాన మాటలు రాక తడబడి మాట్లాడసాగాను. నేను నా అదుపులో లేను. కోమాలో కొన్నాళ్ళు వున్నాను. ఎంతోమంది నా కోసం ప్రార్థించారు. నా తల్లి కన్నీటి ప్రార్థన నన్ను స్వస్థపర్చిందని నమ్ముతున్నాను.

18.3.07 న ఆసుపత్రినుండి డిశ్చార్జ్ అయ్యాను. యింకా గాయాలు మానలేదు. ఒళ్ళంతా పచ్చిపుండులా వుంది. నా జీవితంలో ప్రభువుకు యిష్టంలేని కార్యాలు చేసి, ప్రభువుకు దూరమయ్యానా? అని ఆలోచిస్తూ నా బలహీనతలు ప్రభువు సన్నిధిలో ఒప్పుకొని మంచి తీర్మానమైన జీవితాన్ని జీవించడానికి ప్రభువు యిచ్చిన

మరొక అవకాశమని భావించి, నా బలహీనతలు ప్రభువు సన్నిధిలో ఒప్పు కున్నాను. నాకు యిద్దరు బిడ్డలు. బాషిత రత్నం 10 సం॥రాలు, వీక్షిత్‌రాజు 8 సం॥రాలు భార్య మాధవి లత.

ఆ యాక్సిడెంట్ అయిన సమయంలో మంచి సమరయునిగా వచ్చిన సోదరులు సామ్యేల్ గార్కి, ప్రార్థించిన మా ఆత్మీయు లకు, స్వస్థపర్చి ప్రాణ బిక్ష పెట్టిన నా ప్రాణ నాధుడైన యేసయ్యకు నేనెంతో కృతజ్ఞతా వందనాలు చెల్లిస్తున్నాను. నా సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రార్ధించండి. జీవితంలో జరిగే ప్రతికార్యము ప్రతి ఎదురుదెబ్బ, లేక ఏదైనా గానివ్వండి ప్రభువు మనలను బలపర్చుడానికే. ఈ సాక్ష్యం చదువుతున్న మీరు నా కోసం ప్రార్ధిస్థానని ఆశిస్తూ

మీ సోదరుడు రవికుమార్.

## Ninety eight (98) Scriptural signs that indicate the Imminent return of the Lord Jesus Christ

Collected By
Bro.K.Paramanandam.Tenali.

1. False Christs. Mathew.24:5,
2. Wars and rumours of wars. Mathew.24:6,
3. Famine. Rev. 6:8,
4. Pestilence. Luke.21:11,
5. Earthquakes. Mathew.24:7, Isa.13:13,
6. Persecution of Christians. Mathew.24:9,John.15:20,
7. Hatred will fill the Earth. Mathew.24:10,
8. False cults and false religions. Mathew.24:11, 7:15,
9. Iniquity abounding. Mathew.24:12,
10. The Love of many shall wax cold. Mathew.24:12,
11. Gospel is to be preached in all the world. Rev.3:15,16,
12. The Days of Noah. Mathew.24:14,
13. Eating and drinking. Mathew.24:37-39,
14. Marriage and giving in marriage. Mathew.24:37-39,
15. Great wickedness of man. Mathew.24:37-39.

(to be continued)

# ప్రభువా యెవనియొద్దకు వెళ్ళుదుము ?

ఒకసారి యేసు ప్రభువు తన శిష్యులతో గ్రహించుటకు కష్టతరమైన మాటలు చెప్పాడు. "మీరు నా శరీరము తిని నా రక్తము త్రాగితేనే గాని మీలో మీరు జీవము గలవారు కారు." అందువలన కొందరు శిష్యులు ఆయనను వెంబడించుట మాని వేసారు. అప్పుడు యేసుప్రభువు తాను ఏర్పరచుకొనిన పండ్రెండు మంది శిష్యులను అడుగుతున్నాడు. "మీరు కూడ వెళ్ళిపో వలెనని యున్నారా?"

అందుకు సీమోను పేతురు ప్రభువా యెవని యొద్దకు వెళతాము? నీవే నిత్య జీవపు మాటలు గలవాడవు'' అని అన్నాడు. నేటి దినములలోకూడ యేసు ప్రభువు మాటలను గ్రహించుటకు విశ్వసించుటకు మిగుల కష్టతరముగా యున్నది. అందు వలననే కొందరు యేసు ప్రభువు యొద్ద నుండి వెళ్ళిపోవుచున్నారు. అయితే ప్రశ్న ఏమంటే వారు యెవరి యొద్దకు వెళతారు?

### పాపరహితుడు!

యేసుప్రభువునకు మించిన పరిశుద్ధుడు లోకములో ఎవ్వరు లేరు. ఆయన కన్యకకు జన్మించి, పాపరహితుడుగా జీవించి, మరణించాడు. ఇది ఎంతో వింతైనది. చరిత్ర అంతటిలో పరి పూర్ణముగా పరిశుద్ధుడు, పాపరహితుడైన దేవుడు యేసు ప్రభువు మాత్రమే. కనుక ప్రియ స్నేహితుడా నీవు ఒకవేళ యేసు ప్రభువు యొద్దనుండి వెళ్ళిపోయిన యెడల మరి ఎవరి యొద్దకు వెళ్ళుదువు? ప్రపంచ మంతటిలో లేశ మాత్రమైనను పాపము లేని వ్యక్తిని కనుగొనలేవు.

### పునరుత్థానుడు!

యేసుక్రీస్తు ప్రభువు మాత్రమే మృతులలో నుండి తిరిగి లేచెను. అనేకులు గొప్పవారు యీ లోకములో జన్మించారు. వారందరు మరణించారు నేటి దినాలలో వారి సమాధులను చూస్తున్నాము. కాని సమాధి చేయబడిన వారిలో తిరిగి లేచిన వారు ఎవ్వరు లేరు. ఈ విషయములో కూడ యేసుప్రభువు అసమానుడు. ఆయన సిలువపై మరణించక మునుపు అనేక పర్యాయములు బహిరంగముగా తాను కొరడాలతో కొట్టబడి, ఉమ్మివేయబడి సిలువ వేయబడుదునని చెప్పాడు. ఆయన మూడవ దినమున తిరిగి లేతునని కూడ చెప్పాడు. ఇట్లు ఆయన చెప్పిన మాటలను ఆయనను సిలువవేసిన పిదప ఆయన శత్రువులు సహితము ఆమాటలను జ్ఞాపక

ముంచుకొని సమాధిపై ముద్రవేయుటకు రోమా చక్రవర్తి అనుమతి పొందారు. వారు యేసు ప్రభువు శరీరము దొంగిలించి ఆయన తిరిగిలేచెనని ప్రకటించకుండునట్లు సైనికులను కావలియుంచిరి. మూడవ నాడు ప్రకాశమానమైన దూతలు ఆ కావలి వారికి కనిపించారు. కావలివారు మిగుల భయపడి పారిపోయారు. దూతలు సమాధిమీద రాతిని దొర్లించారు. తరువాత యేసుప్రభువు శిష్యులు వచ్చి లోపలికి చూచి వస్త్రములు మాత్రమే చూసారు గాని దేహం కనబడ లేదు. వస్త్రముల లోపలనున్న దేహము గాలివలె వెలుపలికి వెళ్ళినట్లు వస్త్రము ఏ మాత్రము కదల్చకనే నెమ్మదిగా వెలుపలికి వెళ్ళినట్లు ఆ వస్త్రములు ఒక్క ముడతయైనను లేక చుట్ట బడినవి చుట్ట బడినట్లుగా పడివున్నాయి. ఇది జరిగిన తర్వాత యేసుప్రభువు మరల మరల నలబై దినములవరకు తన శిష్యులకు కనబడి వారితో మాట్లాడి వారినాశీర్వదించి వారి కన్నుల యెదుటనే పరలోకమునకు ఆరోహణమై వెళ్ళాడు.

## సర్వోన్నతుడు!

ఆయన తిరిగి లేచిన విషయం దేవ దూతలే స్వయముగా ప్రకటించారు. పరిశుద్ధ దూతలు యేసు ప్రభువు పునరుత్థానమును గూర్చి కట్టుకథ చెప్పుట అసాధ్యమైన సంగతి. పరిశుద్ధగ్రంథము చదివిన ప్రజలందరు సంపూర్ణముగా దాని విషయము ఒప్పించబడి యేసు ప్రభువు నిజముగా మరణించి మూడవనాడు తిరిగి లేచెనను విషయము అధిక గౌరముతో విశ్వసిస్తున్నారు. భూమికంటె ఆకాశము ఎత్తుగా నున్నట్లు మానవులందరికంటె క్రీస్తు ప్రభువు అత్యున్నత స్థానములో నున్నాడు. ఆయన పాపులను రక్షించ శక్తిగల రక్షకుడు. ఇంత గొప్ప రక్షకుని నీవు విడిచి నీవెచ్చటికి వెళ్ళెదవు? ఆయనకంటె ఉన్నతుడైన వ్యక్తిని నీవు కనుగొనలవా?

## పాపులు రక్షకుడు!

యేసు ప్రభువు ప్రేమ యందు మిగుల ఉన్నత స్థానములో నున్నాడు. ఎట్టి పక్షపాతము లేక ఐశ్వర్య వంతులను పేదవారిని సమానంగా ఆయన ప్రేమిస్తున్నాడు. పరిశుద్ధ గ్రంథము నందు దరిద్రుడైన లాజరు పలోకమునకు వెళ్ళిన సంగతి, మరియు గ్రుడ్డివాడైన భిక్షకుని కన్నులు ముట్టి స్వస్థపరచిన సంగతి మనము చదువుతాము. భిక్షకులను సహితము ప్రేమించి వారిని తాకుటకు వెనుదీయలేదు. కుష్టురోగుల యెడల జాలిపడి వారిని స్వస్థ పరచి వారితో మాట్లాడెను. ప్రేమగల యేసు ప్రభువు అందరిని ఆహ్వానిస్తున్నాడు. “ప్రయాస పడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నాయొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును.” (మత్తయి 11:28) ఆయన మనలనందరిని యెంతగానో ప్రేమించి శ్రమనొంది సిలువపై మరణించెను. అది ఎంతో బాధకరమైన మరణము మనలను అధికముగా ప్రేమించుటచే ఆయన దానినంతటిని భరించెను. మన పాపములకు ప్రాయశ్చిత్తము కలుగజేయుటకు వేరొక మార్గములేదు. ఆయన దేవునితో సమానుడై యుండి అత్యున్నత స్థలమైన పరలోకము నుండి అవమానకరమైన సిలువ మరణమును మరణించుటకై అధమ స్థానమునకు వచ్చెను. ఆయన శాశ్వతమైన ప్రేమతో ప్రేమించుచున్నాడు గనుక నేడు కూడ ఆయన నిన్ను ప్రేమించుచున్నాడు. (యిర్మియా 31:3) ఆయన నీ హృదయ ద్వారమునొద్ద నిలుచుండి తట్టి “నా కుమారుడా నీ హృదయము నా కిమ్ము” (సామెతలు23:26) అని అడుగు చున్నాడు. ప్రియ స్నేహితుడా నీవాయనను విడచినచో ఎచ్చటికి వెళ్ళుదువు? నిన్ను ప్రేమించి నీ పాపముల నిమిత్తము ప్రాయశ్చిత్తమైనవారు లోకములో ఎవరైన యున్నారా?

## సర్వశక్తిగలవాడు!

మాటలు ప్రోత్సహించునవి, మాధుర్యమైనవి మాత్రమేగాక అవి అద్భుతరీతిగా జీవమును కలిగించును. ఆదికాండము 1వ అధ్యాయమందు దేవుడిట్లు చెప్పుట మనము చదివితిమి. “దేవుడు.... వెలుగు కమ్మని పలుకగా వెలుగు కలిగెను.” నీవొక చీకటి గదికి వెళ్ళి “వెలుగు కలుగునుగాక” అని మనము చెప్పినయెడల యేమియు సంభవించదు. ఎందుకనగా నీ మాటలలో నెట్టి శక్తియులేదు. అయితే దేవుని మాటలు అట్లుకాదు. లేని వాటిని ఉన్నట్లుగా ఆయన పేరుపెట్టి పిలిచినప్పుడు లేనివి ఆయన మాటల శక్తిద్వారా ఉనికిలోనికి వచ్చినవి. ఇట్టి శక్తి మరెవ్వరికిని లేదు. లాజరు చనిపోయినప్పుడు యేసు ప్రభువు లాజరు సమాధియొద్దకు వెళ్ళినప్పుడు ఆ శవమునుంచిన గుహయందు దేహము క్రుళ్ళుపట్టి యుండెను. యేసుప్రభువు రాయి తీసివేయుడని చెప్పి “లాజరూ, బయటికి రమ్మని బిగ్గరగా చెప్పెను.” యేసు ప్రభువు మాట్లాడి నప్పుడు ఆయన మాటలోని శక్తిచే చని పోయిన వ్యక్తి సజీవుడగుట మాత్రమే గాక అతడు సమాధినుండి వెలుపలికి వచ్చెను. అతడు వెలుపలికి వచ్చినప్పుడు నడువలేక పోయెను ఎందుకనగా యూదుల పద్ధతి ప్రకారము శరీరమంతయు గుడ్డలతో చుట్ట బడివుంది. ఆ చుట్టబడిన గుడ్డశరీరము చుట్టు వున్నందున లాజరు నడచి రాలేక నొక గాలితిత్తివలె గాలిలో తేలుచు వచ్చెను. అది ఎంతో గొప్ప అద్భుతము. నేటి దినమున కూడ యేసు ప్రభువు మాటలకు అదే శక్తి గలదు.

ప్రియ స్నేహితుడా నీవు యేసు ప్రభువును నమ్మినచో ఎచ్చటికి వెళ్ళుదువు? నిత్యజీవపు మాటలు గలవారు ఇంకెవరైనను నీకు తెలియునా? యేసు ప్రభువు నిన్ను నూతన వ్యక్తిగా మార్చి దేవుని బిడ్డగా చేయగోరు చున్నాడు. ఆయన నీకు సంతోష సమాధానము నివ్వగోరుచున్నాడు. ‘ ‘ప్రభువా యెవనియొద్దకు వెళ్ళుదుము? నీవే నిత్యజీవపు మాటలుగలవాడవు.’’ నీ పాపములన్నిటిని గూర్చి నీవు పశ్చాత్తాపడి నేడు యేసుక్రీస్తు ప్రభువును నీ స్వంత రక్షకునిగా అంగీకరించుటకు ప్రభువు నీకు సహాయం చేయును గాక!

Regd. No. VJ/057/2006-2008 RNI No. 321106/76
LICENCED TO POST WITHOUT PRE-PAYMENT
PMG/VJ/PWPP/9/2006-2008 dtd/8-3-2006 at Vijayawada-10


## మీరు తప్పక చదవాల్సిన పుస్తకాలు



ఈ ఆధ్యాత్మిక రచనలు మీ భక్తి జీవితాలను ఎంతగానో ప్రభావితం చేసి మిమ్ములను ఆధ్యాత్మిక లోతుల్లోకి నడిపిస్తాయి. పాఠకులు ప్రతి ఒక్కరూ ఓ 10 లేదా 20 కాపీలు తెప్పించుకుని మీ దగ్గర ఉంచుకుని ఆయా సందర్భాలలో మీ స్నేహితులకు, బంధువులకు, ఇరుగుపొరుగు వారికి బహుమతిగా ఇవ్వండి. దేవుని వాక్యాన్ని వారితో పంచుకున్న వారవుతారు. దైవాశీస్సులు సమృద్ధిగా అనుభవిస్తారు.

### ఆచార్య ఆరార్కే గారి రచనలు

నేను - నా ప్రభువు (ఆరార్కే దంపతుల ఆధ్యాత్మిక అనుభవాలు) రూ. 10,
పరిశుద్ధాత్మ కార్యాలు రూ. 10, యోబు (కథానిక) రూ. 10,
సొలొమోను - షేబ (నవల) రూ. 20, సైతాను తంత్రాలు రూ. 10.

### దేవసహాయం గారు, ఇతర రచనలు

బైబిలు వచనాల ఆధారంగా ప్రార్థనలు రూ. 10, బైబిలు సిద్ధాంత సత్యాలు రూ. 30
ఈ తరంలో యేసు సాక్షులు మొదటి భాగము 25, రెండవ భాగము రూ. 15.

అన్ని పుస్తకాలు ఆర్డరు చేసిన వారికి పోస్టేజి ఉచితం. రిజిస్టరు పోస్టులో కావాలంటే మరో రూ. 30 అదనంగా పంపాలి.

**బాలస్పందన** (బాలల కోసం తెలుగులో ప్రచురించబడుతున్న మొట్టమొదటి పత్రిక)
సంవత్సర చందా రూ. 150 లు చందాదారులుగా చేరిన వారికి చిన్న పిల్లల పాటల కేసెట్ బహుమతిగా పంపబడును.

స్పందన, పోస్టుబాక్సు 415, విజయవాడ - 520 002
ఫోన్ : 2539 547, 2539 549, సెల్ : 9346619347


# భయము నుండి విడుదల

డేవిడ్ విల్కర్సన్

నేటి సమాజంలో ప్రజలు అనేకరకాల భయాలతో జీవిస్తున్నారు. నేను ప్రభువును ఇలా అడిగాను. "ప్రభువా! ఇన్ని రకముల భయములు మరియు చింతల మధ్య నేను జీవించలేకయున్నాను, భవిష్యత్తును సంతోషము మరియు నిబ్బరమైన మనస్సు కలిగి జీవించ నిష్టపడుచున్నాను. భయాందోళన నుండి పూర్తి విడుదల నాకు కావాలి!"

అప్పుడు పరిశుద్ధాత్ముడు నన్ను ఈ మాటలతో ప్రోత్సహించెను. "సమస్తమైన భయాందోళననుండి విడుదలకు తాళపుచెవి రెండు పదములలో కలదు. 'పిచ్చుకలు మరియు తలవెంట్రుకలు.' ఆయన ఇలా అన్నారు. మత్తయి 10:28-33 లో "మీ తండ్రి సెలవులేక వాటిలో ఒకటైనను నేలనుపడదు. మీ దలవెంట్రుకలన్నియు లెక్కింపబడి యున్నవి జ్ఞాపకము లేదా?"

ఇది చాలా ప్రాథమికముగా మరియు స్వల్పముగా అగుపడినను యేసు బహు లోతైన సంగతిని తెలియజేస్తున్నారు.

పాతనిబంధనలో రాజైన దావీదు అతిశయోక్తితో ఇలా ప్రకటించెను, "ప్రతి విధమైన భయమునుండి ఆయన నన్ను విడిపించి యున్నాడు." భయమునుండి విడుదల దావీదు ఎలా పొందుకొన్నాడు? భూమ్యాకాశములను సృజించినవాని గొప్ప తనమును గూర్చి దేవోక్తి పొందుకొనుట వలనేకదా? సమస్తమును సృష్టించిన వానిపై దావీదు తన దృష్టిని సారింపగ, దేవుడు ఎంత గొప్పవాడో అతడు కనుగొనెను.

నేను దావీదుకు వలె ఉండనిష్టపడు చున్నాను. భయాందోళనల నుండి విడుదల పొందుట నేర్చుకొనిన కాపరినై ఇతరులను ఆ స్వాతంత్ర్యము లోనికి నడిపించువానిగా ఉండ నాశిస్తున్నాను. వెనువెంటనే దావీదుకు దేవుడైన సృష్టికర్తనుగూర్చి ప్రత్యక్షతను పొందుకున్నాను. ఆయన సృష్టిలో సూక్ష్మమైన వాటిని గూర్చికూడా ఆయన శ్రద్ధవహించును.

### పిచ్చుకలు – దేవుని వర్తమానికులు

పిచ్చుకలు! పక్షులలో 9000 జాతులు కలవు. కాని వాటిలో యేసు చిన్నపిచ్చుకను ప్రస్తావించెను.

పక్షులన్నిటివలె, పిచ్చుకలు కూడా అద్భుతముగా చేయబడినవి. వాటి సన్నని, చిన్నవైన ఎముకలు బలముగా ఎరుగుటకు అనుకూలముగా చేయబడినవి. సుమారు 2300 మైళ్ళు వలన వెళ్ళగలిగిన ఈ పిచ్చుకల రెక్కల నమూనాను. ఆధునిక

విజ్ఞానశాస్త్రము ఇప్పటికి గ్రహించలేక యున్నది.

ఈ పిచ్చుకలను గూర్చి యేసు ఇట్లనెను, "నా తండ్రికి తెలియకుండా వీటిలో ఒక్కటీ పట్టుబడవు" వాటి చిన్న ఊపిరితిత్తులు చివరి శ్వాస విడుచువరకు అవి యెక్కడ ఉన్నవో ఆయన ఎరుగును. వాటిని పోషించువాడు ఆయనే.

### వెంట్రుకలు – తన బిడ్డల విషయమై దేవుని శ్రద్ధకు సూచన

వెంట్రుకలు – మన తలపైయున్న ప్రతి వెంట్రుక పరలోకమందున్న తండ్రిచేత లెక్కింపబడినది. మనుష్యుల తలపై 10,000 నుండి 150,000 వెంట్రుకలు ఉంటాయి. కేవలము పైరూపము కొరకు మాత్రమేగాక వెంట్రుకలు ఉపయోగకరముగా నుండుటకు దేవుడు సృష్టించెను. వేసవికాలములో మరియు చలికాలములో తలకు సంరక్షణకొరకు వెంట్రుకలు ఇవ్వబడినవి. మన కనుబొమ్మలు చెమటనుండి మనకళ్ళను కాపాడును. మన కనురెప్పలపైనున్న వెంట్రుకలు దూళినుండి మన కన్నులను కాపాడును. చెవులలో మరియు ముక్కులోనున్న వెంట్రుకలు సూక్ష్మమైన పదార్థములను అడ్డగించును.

వెంట్రుకలు ఎంత అద్భుతకరమైనవి. వాటిలోగల జీవము మరియు అవి పనిచేయు విధానమును గ్రహించినప్పుడు, దేవుడు వాటిని లెక్కించునను సంగతిని ఎన్నడూ అనుమానించము.

ప్రతి తలవెంట్రుక కణముల సమ్మేళనమై చర్మములో నుండి రక్తకణములను చేరుకొను మార్గమై యున్నది. ప్రతి వెంట్రుకలో నరములు, కండరాలు మరియు కణాలు ఉంటాయి. స్వల్పముగ జుట్టును తాకినను, వెంట్రుకలలో నున్న కణములు మెదడుకు కబురునంపును. తద్వారా ఆ తాకిడిని మనము స్పర్శించగలము.

కీర్తన 139:14లో దావీదు, "నీవు నన్ను కలుగజేసిన విధము చూడగ భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి," అని అనుట ఆశ్చర్యము కాదు.

మత్తయి సువార్తలో పిచ్చుకలు మరియు తలవెంట్రుకలను గూర్చి ప్రస్తావించినప్పుడు యేసు తన శిష్యులకు భయపడవద్దని భోదిస్తున్నాడు. ఆయన ప్రతి పిచ్చుకను సృష్టించెను. ప్రతి మానవ దేహమును రూపించెను. మరియు ప్రతి తలవెంట్రుక లెక్కించెను. "ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను, ప్రభుత్వములైనను, ప్రధానులైనను, అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను. సర్వమును ఆయనద్వారాను, ఆయనను బట్టియు సృజింపబడెను." (కొలస్సీ 1:16–17).

### మన విషయమైన దేవుని తలంపులు లెక్కింపజాలనివి

దావీదు అంటున్నాడు, "యెహోవా నా దేవా, నీవు మాయెడల జరిగించిన ఆశ్చర్యక్రియలను, మాయెడల నీకున్న తలంపులును బహు విస్తారములు. వాటిని వివరించి చెప్పెద ననుకొంటినా అవి లెక్కకు మించి యున్నవి" (కీర్తన 40:5).

"దేవా, నీ తలంపులు నాకెంత ప్రియమైనవి, వాటి మొత్తమెంత గొప్పది? వాటిని లెక్కించెదననుకొంటినా, అవి యిసుక కంటెను లెక్కకు ఎక్కువై యున్నవి." (కీర్తన 139:17-18.

బబులోను చెరలోనుండగ ఇశ్రాయేలీయులతో దేవుడు ఇలా సెలవిచ్చెను, "నేను మిమ్మును గూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశ్యములేగాని హానికరమైనవి కావు" (యిర్మియా 29:11).

నీ పుట్టకముందే దేవుడు నీ గురించి ఆలోచించెను. నీవు నీ తల్లిగర్భములో నుండగనే దేవుడు నీగురించి తలంచెను!

"నేను పిండమునై యుండగానీకన్నులు నన్ను చూచెను. నియమింపబడిన దినములలో ఒకటైనా కాకమునుపే నా దినములన్నియు నీ గ్రంధములో లిఖితము లాయెను." (కీర్తన 139:16).

"గర్భమునుండి నన్ను తీసినవాడవు నీవేకదా?...గర్భవాసినైనది మొదలుకొని నాకు ఆధారము నీవే, నా తల్లి నన్ను కన్నది మొదలుకొని నా దేవుడవు నీవే" (కీర్తన 22:9-10).

ప్రభువు మనలో ఉన్న ప్రతి అవయవమును గూర్చి ఆలోచన చేస్తారు. మన దేహములో నున్న ప్రతి వెంట్రుక, ఎముక, కండరము మరియు కణమును ఆయన లెక్కించి యున్నాడు, మనము కార్చిన ప్రతి కన్నీటిబొట్టును ఆయన లెక్కించి భద్రపరచి యున్నాడు. "నా సంచారములను నీవు లెక్కించి యున్నావు. నా కన్నీళ్ళను భద్రపరచును. ఆలోచించండి వ్యర్థముగా కార్చబడిన కన్నీరు, (అవి దుఃఖ బాష్పములైనను, ఆనంద బాష్పములైనను) లేవు. మనము నిద్రించుచున్నప్పుడు మరియు మెలకువగా నున్నప్పుడు కూడా ఆయన మన గురించి తలంచును. మనము వేయు ప్రతిఅడుగు ఆయనకు తెలుసు. మన ప్రతి తలంపు ఆయన ఎరుగును. "యేసు వారి ఆలోచనలెరిగి" అని వ్రాయబడి యున్నది (లూకా 5:22).

పరలోకములో దేవదూతలు, కెరూబులు, సెరాపులు మరియు 24 పెద్దలైన మిక్కిలి వివేక సంపన్నులైన వారితో నిండుకొని యున్నది. మన దేవుని నమ్మకత్వమునకు వారే సాక్షులు. దేవుడు మనకు చేసిన ప్రతి వాగ్దానమును గూర్చి వారికి తెలుసు. మనకు దేవుడు చేయు ప్రతిచిన్న మేలును గూర్చి వారు వింటారు.

ఈ వాగ్దానములో ఒక్కదాని విషయములోనైనా దేవుడు తప్పిపోతే పరలోకమందంత గొప్ప అల్లరి మరియు ఆందోళన చెలరేగుతుంది. ఎందుకనగా పరలోకపు బృందమంతా, "దేవుడు తన వాక్యమును నిలబెట్టుకొనలేదు. ఆయన నమ్మదగినవాడు' అని అంటారు.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)



# రాజైన బాలుడు

బాలలూ! మీలో కొంతమంది రాజు–మంత్రి ఆట ఆడి వుంటారు కదా! బైబిల్లో కూడా ఒక బాలుడు ఏడు సంవత్సరాల వయస్సులోనే రాజయ్యాడు. అతని పేరు యోవాషు. అతడు రాజైన అహజ్య కుమారుడు. అతని నానమ్మ రాజవంశస్థులందరిని చంపిస్తూ వుంది. ఈ వార్త దేవుని మందిరంలో సేవ చేసే వారికి వినబడింది. వారు రాజకుమా రుడైన యోవాషును దాచి పెట్టారు. అప్పుడు యోవాషుకు ఒక సంవత్సరం వయస్సు. ప్రధానయాజకుడైన యెహోయాదా యెవాషును ఆరు సంవత్సరాలు దేవుని మందిరములో దాచి పెట్టాడు. యోవాషుకు ఏడవ సంవత్సర బర్త్డే ఫంక్షన్ చేసారు. ఆ తరువాత రాజుగా యోవాషుకు పట్టాభిషేకము చేశారు.

అయితే రాజు చిన్నవాడు కాబట్టి రాజ్యసంబంధ నిర్ణయాలన్నీ యాజకుడైన యెహోయాదానే తీసికొంటూ పరిపాలన నడిపించాడు. అనేక సంవత్సరాలు గడిచాయి. యోవాషు పెద్దవాడయ్యాడు. అయినప్పటికీ ప్రతి పనికి యెహోయాదా సలహాలను తీసుకొనే వాడు. యెహోయాదా బ్రదికినన్ని దినాలు రాజ్య పరిపాలన ఎంతో క్రమంగా సాగింది. 'యెహోయాదా బ్రతికి ఉన్నంతవరకు రాజు యెహోవా దృష్టికి యదార్ధముగా ప్రవర్తించాడు' అని బైబిల్లో వ్రాయబడింది. 2దిన. 24:2.

ఇశ్రాయేలీయుల యొద్దనుండి మోషే నిర్ణయించిన కానుకను తెప్పించి పాడుబడిన దేవుని మందిరమును బాగుచేయించాడు. నిత్యము దహనబలులు అర్పింపబడు నట్లుగా చేశాడు. ఇలా జరుగుతుండగా యెహోయాదా వృద్ధుడు కాబట్టి చనిపోయాడు. యోహోయాదా రాజు కాకపోయినప్పటికి అతడు దేవుని దృష్టికి, ప్రజల దృష్టికి మంచివాడుగా ప్రవర్తించాడు కాబట్టి దావీదు పట్టణమందు రాజుల సమాధులవద్ద పాతిపెట్టబడ్డాడు.

యెహోయాదా మరణించిన తరువాత, యోవాషుకు ఏ విధమైన నిర్ణయాలు తీసుకోవాలో తెలియలేదు. దేవుని మీద ఆధారపడ లేకపోయాడు. అందుచేత యోవాషు రాజు చెడ్డ స్నేహితుల మాట విని యెహోవాను విడిచిపెట్టి ఎంతో నష్టం పొందాడు. తమ పితరుల దేవుడైన యెహోవాను విడిచాడు. ప్రజలు విగ్రహాలకు పూజ చేయునట్లు చేసాడు. కొన్ని నెలల తరువాత శత్రుసైన్యము చిన్నదండుగా వచ్చింది. యెహోవా వారి చేతికి అతి విస్తారమైన యోవాషు సైన్యమును అప్పగించాడు. యోవాషు రోగి అయ్యాడు. చివరికి జెకర్యా ప్రవక్తను చంపినందుకగాను, అతని సేవకులే అతని మీద కుట్రచేసి, పడకమీద ఉండగా చంపివేశారు.

పిల్లలూ! యోవాషు జీవితమును గూర్చి చదివారు కదా! మీకు దేవుని ఆజ్ఞల ప్రకారం జీవించడం ఎంత ప్రాముఖ్యమైందో అర్థమైందా? దేవుడు యోవాషును ప్రేమించి చిన్నతనములోనే రాజుగా చేసాడు. తాను పెద్దవాడైనప్పుడు తన స్వంతగా నిర్ణయాలు తీసుకోవటం నేర్చుకోలేదు. అంతకంటే ముఖ్యంగా పరిపాలనకు సంబంధించిన నిర్ణయాలు తీసుకొనుటకు అతనికి దేవుని జ్ఞానము లేదు. అందుకే చిన్నతనమునుండి మన దేవుడైన యెహోవా గురించి తెలుసుకోవాలి. ఎక్కువగా ప్రార్థించాలి. బైబిలు చదవాలి. దేవుని గూర్చిన సంగతులు నేర్చుకోవాలి. అప్పుడు మన జీవితము యోవాషు జీవితము వలె కాకుండ ఉంటుంది.


మనము దేవుని మాటకు లోబడు నట్లుగా అనుదినము ప్రార్థిద్దాము. దేవుడు మనకు సహాయము చేయునుగాక!

**ప్రార్థన!**

దేవా! బైబిలును మాకనుగ్రహించి అందులోనుండి మీరు మాకు అనేక పాఠాలు నేర్పిస్తున్నందుకు మీకు వందనాలు! మా జీవితంలో మంచిమార్గములో నడుచుటకు మాకు సహాయం చేయండి. చిన్నతనం నుండి మిమ్ములను ప్రేమించుట నేర్పించమని యేసు నామమున ప్రార్థిస్తున్నాము తండ్రీ, ఆమెన్.

(తల్లిదండ్రులు, వారి పిల్లలు సరియైన నిర్ణయాలు తీసుకొనవలెనని కోరుకుంటారు. అయితే మొదట పిల్లలు తమ నిర్ణయాలు తాము తీసుకోవటం నేర్పించాలి. దేవుని యందు భయభక్తుల్లో పిల్లలను పెంచాలి. అప్పుడు దేవుడు వారికి నిర్ణయాలు తీసుకొనే జ్ఞానాన్ని దయచేస్తాడు. దేవుని భయం లేనివారి సలహాలు తీసుకొని యోవాషు జీవితము ఏ విధంగా పతనమైందో గమనించండి. మన బిడ్డల జీవితాలు అలా కాకుండా దేవుని ఆశీర్వాదాలు పొందుటకు దేవుడు సహాయం చేయును గాక!)

# బైబిలు సిద్ధాంత సత్యములు



## మానవుడు - దేవుని సృష్టి

*"దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను, పురుషునిగాను వారిని సృజించెను" ఆది. 1:27.*

*"నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు? నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు?" కీర్తన 8:4.*

**మానవుడెవరు? అతని పుట్టుపూర్వోత్తరాలేమిటి? అతడు ఈ పుడమిపైకి వచ్చిన విధమేది? అతని ఉనికియొక్క ఉద్దేశమేమి? మరణము తర్వాత మరొక జీవితమున్నదా? భవిష్యత్తులో మానవుని గమ్యమేమి? ఇవి మన మనుసులో మెదిలెడి ప్రశ్నల పరంపర. వీటికి సమాధాన మివ్వవలసియున్నది.**

**దేవుడు తన ప్రత్యక్షతద్వారా పై ప్రశ్నలకు సమాధానముల ననుగ్రహించెను. మానవుని పుట్టుపూర్వోత్తరాలు అతని జీవితోద్దేశము మరియు అతని నిత్యగమ్యమును గూర్చి దేవుని పరిశుద్ధ వాక్యము వివరించుచున్నది. ఈ క్రింది వాటిని గూర్చి లేఖనములు తేటగా బోధించుచున్నవి.**

### 1. మానవుడు దేవుని పోలికలో సృజింపబడెను

1. దేవుడే మానవుని సృష్టికర్త. ఆదికాండం 1:26-27, 5:2, ద్వితీ. 4:32; యోబు 10:8-9; యెషయా 45:12. ఆదికాండములోని సృష్టి వృత్తాంతములో దేవుని పేరు "ఎలోహీమ్" అని చూపబడినది. ఇది బహువచనము. మానవుని సృజించడములో పరిశుద్ధ త్రిత్వముగా దేవుడు పనిచేసినట్లు ఆదికాండము 1:26,27 ద్వారా మనకు తెలియుచున్నది.

2. దేవుడు తాను పూర్వము సృజించిన నేలనుండి మానవుని భౌతిక శరీరమును సృజించెను. ఈ ప్రకారముగా దేవుడు తొలిమానవుడైన ఆదామును సృజించెను. ఆదాము శరీరములోని ఒక భాగమును తీసుకొని అతనికి సాటియైన సహాయముగా దేవుడు హవ్వను సృజించెను. ఆది 2:7; 18: 20-22; 3:19; 1 తిమోతి 2:13.

3. మానవుని భౌతిక భాగమునకు సంబంధించని జీవము మరియు ఆత్మను దేవుడు తన జీవవాయువు ద్వారా సృజించెను. ఆది. 2:7; యోబు 33:4; యెషయా 42:5. భౌతికముకాని మానవుని భాగమునకు జీవము మరియు ఆత్మ అనెడి పదములు వాడబడినవి. కొన్నిసార్లు జీవమనియు, మరికొన్నిసార్లు ఆత్మ అనియు వాడబడి ఈ రెండింటి తారతమ్యమును నిర్ధారించుటకు వీలుపడకుండును. "ఆత్మ" యనునది చురుకైనదియు, సూచనలిచ్చునదియునై యుండి ఆంతర్యపు స్థితిని గూర్చి తెలుపును. "జీవము" అనే దాని ద్వారా, భావోద్రేకములు, గుణగణములు, ఇతర లక్షణములు బయలుపడును.

4. దేవుడు తన పోలిక చొప్పున, తన స్వరూపములో మానవుని సృజించినాడు. ఆదికాండం 1:26-27; 5:1-2, 9:6, 1 కొరిం. 11:7, యాకోబు 3:9. దేవుని పోలిక చొప్పున, దేవుని స్వరూపములో మానవుడు ఉన్నాడు అను దానికి భావమేమనగా మానవునికి దేవునితో సంబంధమున్నది. అతడు "ఒక వ్యక్తియై" యున్నాడు. నీతి, పరిశుద్ధత, ప్రేమ అనెడి దేవుని నైతిక గుణలక్షణములను కొంతమేరకు అతనిలో ఉన్నవి. బాధ్యతతో కూడినవాడుగా అతడు సృజింపబడినాడు. ఎల్లకాలము అతడు జీవించు వ్యక్తిగా ఉండును, అనెడి విషయములు మనకు తెలియుచున్నవి.

దేవుడు ఆత్మ గనుక, "దేవుని స్వరూపము అనునది మానవుని ఆత్మకు వర్తించును. అయినను మానవుని శరీరము యొక్క ప్రాముఖ్యత లేకపోలేదు. శరీరమునందు అతడు ఇహలోక జీవితమును జీవించవలసినవాడై యున్నాడు. విమోచింపబడిన మానవుని శరీరములో పరిశుద్ధాత్మ నివసించును. మరియు రాబోవు జీవితమునందు పరిశుద్ధులు నూతన, శాశ్వత, మహిమగల, ఆధ్యాత్మిక శరీరమును కలిగియుందురు. దేవుని కుమారుడు మనుష్య కుమారుడైనప్పుడు అతనికి ఒక శరీరము సిద్ధపర్చబడెను. హెబ్రీ. 10:5-7.

త్రిత్వమునందలి రెండవ వ్యక్తి ననుసరించి, ప్రత్యేక రీతిగా "దేవుని స్వరూపము" అనునది రూపొందించబడినట్లు అగపడుచున్నది. రోమా. 8:29, ఫిలిప్పీ. 3:21, 1 యోహాను 3:2.

### 2. మానవుడు ఒక వ్యక్తిగా రూపించబడెను

***1. సృష్టింపబడిన మానవుని స్థితి.***

(ఏ) దేవునిచే సృజింపబడిన మానవుడు యదార్థవర్తనుడును, మంచివాడునై యుండెను. తాను సృష్టించిన సమస్తము మంచిదైనట్లు దేవుడు చూచెను. ఆదికాండం 1:31. "దేవుడు మానవుని యదార్థవంతునిగా సృజించెను". ప్రసంగి 7:29. మొదట మానవుడు నీతిమంతుడుగా, నీతిజ్ఞానము గలవాడుగా ఉండెను.

(బి) తాను సృజింపబడినప్పుడు మానవుడు పవిత్రుడుగా, పరిశుద్ధుడుగా, పాపరహితుడుగా ఉండెను. అంతర్గర్భితమైన పరిశుద్ధత అతనికుండెను. అతని నడవడి పరీక్షకు నిలుచునపుడు సహితము ఇట్టి పరిశుద్ధత అతనిలో ఉండెను. ఆదికాండం 2:17.

(సి) సృష్టించబడిన మానవుడు తన్నుగూర్చిన జ్ఞానముగల వ్యక్తిగా ఉండినాడు. అతడు సాంఘికపరమైన వ్యక్తి. ఇతర ప్రాణులతో అతడు కలసి యుండి వాటిని ప్రేమించగలడు. ఆది. 2:18-20. 3:1. అతడు దేవుని నమ్మి ఆయనను ప్రేమించగలవాడుగా ఉండెను. ఆది. 3:2.

(డి) శాశ్వతమైన వ్యక్తిగా మానవుడు సృజింపబడినాడు. మొదటి తల్లిదండ్రులు ఎల్లకాలము జీవించు వ్యక్తులుగా ఉండిరి. వారి సంతానము కూడా పుట్టినది మొదలుకొని ఎల్లకాలము జీవించవలసినవారై యుండిరి. కీర్తన 21:4, ప్రసంగి 12:7, దానియేలు 12:2, మత్తయి 25:46, 1 తిమోతి 4:8, 1యోహాను 2:17.

ఎడతెగక ప్రార్థన చేయుడి.

# ప్రార్థన వేదిక

1. వై. జార్జిబెన్ని – హిందూపూర్
కుమారుని ఆరోగ్యం కోసం
2. పి.జి.ప్రేమాకర్‌రావు–నర్సీపట్నం
ఆరోగ్యం కోసం
3. యం.సుందరరావు– హైదరాబాద్
మా కుటుంబము క్షేమం కోసం
4. డి.ఝాన్సీకుమారి– మానికొండ
నా కుటుంబము క్షేమంకోసం
5. సునీత– విశాఖపట్నం
ఆర్థిక సమస్యల విముక్తి తకోసం
6. యం.లీలమ్మ – జమ్మలమడుగు
ఆరోగ్యం, సేవ కోసం
7. జె. సత్యనాథం – తిరుపతి
కుమార్తె ఎంసెట్ ఏగ్జామ్స్ కోసం
8. ఆర్.వెంకయ్య– నెల్లూరు
నా ఆరోగ్యం, పిల్లల కుటుంబాల కోసం
9. కె.విజయ్‌కుమార్– ఒంగోలు
కుటుంబం కోసం
10. జార్జి.డి. రేపల్లె
కుటుంబసభ్యుల కోసం
11. డి.కె.జైన్ సుధేవి– జమ్మలమడుగు
ఆరోగ్యం కోసం
12. ఆలూరి కృపానందం– పొదిలి
కుటుంబసమస్యల కోసం
13. యానీజోసఫ్ – విశాఖపట్నం
ఏంజల్, జాషువాల చదువుల కోసం
14. కె.జె. లూథర్‌పాల్ – గుంటూరు
కుమార్తె, కుమారుని కోసం
15. జాన్ సుబ్రమణ్యం– ఖమ్మం
తమ్ముని మనవడి ఆరోగ్యం కోసం
16. జి. గ్రేసమ్మ – గుంటూరు
మోకాళ్ళ నొప్పులు స్వస్థత కోసం
17. డి.రాజశేఖర్– మదనపల్లి
నీటియొద్దడినుండి విడుదలకోసం
18. టి. పుష్పలత – మైదుకూర్
ఉద్యోగముల కోసం
19. యం. శాంతమ్మ – నల్గొండ
ఆరోగ్యం, బిడ్డల రక్షణ కోసం
20. సువర్ణ – వేమూరు
కుటుంబసమస్యల విముక్తి కోసం
21. కె. ప్రేమరూతు – గుంటూరు
వివాహం, ఉద్యోగం కోసం
22. గంగిరెడ్డి లక్ష్మిదేవి – పెదగంట్యాడ
కుటుంబసమస్యల విముక్తి కోసం
23. ఇమ్మానుయేలు – హన్మకొండ
ఆర్థిక సమస్యలు తీరుట కొరకు
24. కె. నాగమ్మ – కర్నూలు
ఆరోగ్యం కోసం
25. వెంకటేశ్వరావు – చల్లపల్లి
తండ్రి మారుమనస్సు,మా చదువులకోసం
26. యం.దేవకరుణ– కరీంనగర్
ఆరోగ్యం కొరకు
27. బి. ప్రేమలీల – బాపట్ల
కాళ్ళ నొప్పుల స్వస్థత కోసం
28. కె. రత్నం – కర్నూలు జిల్లా
రుణం తీసుకున్నవారు తిరిగి ఇచ్చునట్లు
29. ఘంటశాల యాకోబు – మచిలీపట్నం
ఆరోగ్యం , కుమార్తె ఆరోగ్యం కోసం
30. కె. సుశీల దేవానందమయం – ఖమ్మం
కుమారుని ఉద్యోగం కోసం

# జూన్ నెల గళ్ళ నుడికట్టు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ✡ | 3 | ✡ | 4 | 5 | | 6 |
| | ✡ | 7 | | | ✡ | | | ✡ | |
| | ✡ | | ✡ | | ✡ | | | ✡ | |
| 8 | 9 | | | ✡ | 10 | | | 11 | ✡ |
| | | ✡ | ✡ | ✡ | | ✡ | ✡ | | ✡ |
| ✡ | 12 | | ✡ | 13 | | ✡ | 14 | | 15 |
| 16 | ✡ | ✡ | 17 | ✡ | ✡ | ✡ | ✡ | ✡ | |
| | ✡ | 18 | | | ✡ | 19 | | | |
| | ✡ | ✡ | 20 | | | ✡ | ✡ | ✡ | |
| 21 | | | | ✡ | ✡ | 22 | | | |

**సూచనలు:**

1. స్పందనలో ప్రింట్ చేసిన గ.ను.క. లోనే పంపాలి. వేరుగా పంపినవి స్వీకరింపబడవు.
2. పూర్తిచేసిన గ.ను.క జూన్ 20 లోపు మాకందేటట్లు పంపాలి. **ఇతర రాష్ట్రాలనుండి పంపేవారు స్పందన మీకు అందిన వెంటనే గనుక పూర్తిచేసి పంపండి. ఆ తరువాతి నెలలోనయినా అన్నీ కరెక్టు రాసినవారి పేర్లు ప్రకటిస్తాము.**

పూర్తి చేసి పంపిన వారి పేరు:........................................కోడ్

**తెల్లం :......**

1. మన శత్రువులైన – – – నిందనుబట్టిన దేవునికి భయపడి ప్రవర్తింప కూడదా? (నెహెమ్యా)
4. క్రీస్తునందు విశ్వాసముంచుట మాత్రమేగాక ఆయన – – – – శ్రమపడుటయు ఆయన...
7. నడికట్లను వర్తకులకు అమ్మును. బలమును – – – యు ఆమెకు వస్త్రములు. (సామెతలు)
8. ఆయన ఎఱ్ఱసముద్రమును గద్దింపగా అది ఆరిపోయెను – – – – మీద నడుచునట్లువారిని అగాధజలములలో నడిపించెను. (కీర్తన)
10. తన్ను దండులో చేర్చుకొనిన వానిని సంతోషపరచవలెనని ఈ – – – వ్యాపారములలో చిక్కు కొనడు. (పౌలు).
12. – – యొప్పేకు దగ్గరగా వుండుటచేత పేతురు అక్కడ వున్నాడని శిష్యులు విని...

13. – – నోవహు పెద్ద కుమారుడు.
14. – – మనస్సుకు తగిన ఫలము ఫలించుడి
18. ఇతనిని బట్టి యూదులలో అనేకులు తమవారిని విడిచి యేసునందు విశ్వాస ముంచిరి. – – –(యోహాను)
19. – – – – మునకు వారసులవుటకు మీరు పిలువబడితిరి.(పేతురు)
20. ఎల్లకాలము మీ మధ్య ఏలాగు – – –కొంటినో మీరే యెరుగుదురు(పౌలు)
21. క్రీస్తుయేసునందు జీవమునిచ్చు ఆత్మ – – – – పాపమరణముల... నుండి నన్ను విడిపించెను.
22. అటువలెనే పురుషులారా, జీవమను – – – –ములో మీ భార్యలు మీతో పాలివారై యున్నారని ఎరిగి...

**నిలువు :**

1. భార్యను పరిత్యజించుట నాకు – – – – – క్రియయని ఇశ్రాయేలీయుల దేవుడగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. (మలాకి)
2. నా ప్రియుడా, త్వరపడుము – – – – యిఱ్ఱివలె ఉండుము.(పరమగీతం)
3. వాటి ముఖములును రెక్కలును వేరు వేరుగా ఉండెను, ఒక్కొక జీవి రెక్కలలో ఒక రెక్క రెండవ – – – ఒకదానితో కలిసి యుండెను.(యెహెజ్కేలు)
4. వాక్యము లేకుండా మీ – – – ప్రవర్తన వలన మీ భర్తలు రాబట్టబడవచ్చును.
5. – – – – ఈ శరీరము అక్షయతను ధరించుకొనవలసి యున్నది.
6. నీ బలమును స్త్రీల కియ్యకుము రాజులను – – – జేయు స్త్రీలతో సహవాసము చేయకుము.(సామెతలు)
9. రెండు – – – కలిసేచోట గండ మున్నది. (ఆరార్కేగారి పాట)
10. పాపము వలన వచ్చు – – – మరణము
11. – – – గల స్త్రీ ఘనత నొందును.
15. – – – – –ములోని ఆనంద గృహములన్నిటిలో ముండ్ల తుప్పలును బలురక్కసిచెట్లును పెరుగును.
16. మీరు అంతరంగ – – – –యందు శక్తిగలిగి ఆయన ఆత్మ వలన బలపరచబడు నట్లుగా...(పౌలు)
17. – – – – చేసినను పానము చేసినను సమస్తము దేవుని మహిమ కొరకు చేయుడి.

## మే నెల గనుక జవాబులు

**అడ్డం :** 1.ఉపచర్య 4. గొంతుక 6.బట్టలు 7.వరుప 12.గారడి 13.పాదము 15.పరాక్రమ 16.ఆత్మను 18. దురాశ 19.ఆకార 20.దీన 21. ముఖకాంతి 22.దీపము.

**నిలువు :** 1.ఉన్నిని 2. చలువ 3.కట్టబడి 5. తుప్ప 8.రుమా 9.బాల్యము 10. పరము 11. రాపా 12. గాయము 14. దరిద్రు 15. పత్మాసు 16.ఆధారము 17. వాగ్దానము 18. దుర్గతి 19. ఆవ